నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం | 21 ఫిబ్రవరి 2025 | పేజీలు 8



■ వృద్ధురాలిపై కుక్క దాడి ఆస్పత్రికి తరలింపు..
■ వైద్య సేవలందించిన డాక్టర్, సిబ్బంది
■ నూతన కమిషనర్ స్పందించాలి

# కుక్కల స్వైరవిహారం
## బుచ్చి నగరంలో..

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :**

బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని పలు వార్డులలో కుక్కలు స్వైర విహారం చేస్తూ.. మనుషులపై దాడి చేస్తున్నాయి. దీంతో స్థానికులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం కాశీపాలెం సమీపంలోని మలిదేవి ప్రాంతంలో కావలి కృష్ణమ్మ అనే వృద్ధురాలిపై కుక్క దాడి చేసిన సంఘటనలో ఆమెకు తీవ్ర గాయమైంది. కుక్క దాడిలో ఆమెకు కుడికాలు తీవ్ర గాయం కావడంతో ఆమెను బుచ్చిలోని ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరీక్షల కోసం తరలించారు. ఆస్పత్రి డాక్టర్, సిబ్బంది తక్షణమే ఆమెకు వైద్య చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు పద్మజ మాట్లాడుతూ.. కుక్క కాటు నివారణకు సంబంధించిన ఇంజక్షన్లు మోతాదు ప్రకారం వాడాలని తెలియజేశారు. అలాగే ఈ ఇంజక్షన్లు 0, 3, 7, 14, 28 రోజులలో ఒక్కొక్కటి చొప్పున వాడాలన్నారు. అలాగే 90వ రోజు చివరి ఇంజక్షన్‌గా పేషెంట్‌కు ఉపయోగిస్తామని స్పష్టం



-మిగతా 2లో

# భూముల రీ సర్వేను పక్కాగా నిర్వహించాలి

■ ముదివర్తిపాలెంలో భూముల రీసర్వే పరిశీలన
■ పక్కాగా రీసర్వే పూర్తి చేయాలి
■ కలెక్టర్ ఆనంద్

వివరాలు 2లో



భూముల రీ సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. - ఇందుకూరుపేట

## బిఎస్ఎన్ఎల్ సంస్థ బలోపేతానికి
# కలిసి పనిచేద్దాం

■ టీపీసీ సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి దిశానిర్దేశం
■ ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించండి
■ రూ.262 కోట్లతో లాభాల బాటలో సంస్థ
■ అధికారులు, టీపీసీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలి

7లో..



రైతుల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

పడుగుపాడులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవన ప్రారంభోత్సవం

పాటూరు, చెర్లోపాళెం, వేగూరు, పోతిరెడ్డి పాళెం రైతుల కోసం గ్రామాలలో 'మల్టి పర్పస్' గొడౌన్స్ ప్రారంభం

సహకార సంఘాల ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి కనీస గిట్టుబాటు ధర కల్పిస్తాం

జిల్లాలోనే ప్రప్రథమంగా పడుగుపాడు సహకార సంఘం ఆధ్వర్యంలో 'అగ్రి అవుట్ లెట్'

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

## అన్నదాతలను
# ఆదుకుంటాం




**కోవూరు, మేజర్‌న్యూస్ :**

కోవూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రైతులు ధాన్యం ఆరబెట్టుకునేందుకు కళ్లాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనంతో పాటు పాటూరు, చెర్లోపాళెం, వేగూరు, పోతిరెడ్డి పాళెం గ్రామాలలోని 'మల్టిపర్పస్' గొడోన్స్, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పడుగుపాడులో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం కల్పించిన కనీస గిట్టుబాటు ధర కల్పించడంలో సహాయపడే సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవలసిందిగా

-మిగతా 7లో





## మిర్చి రైతులపై..
# సీఎం చంద్రబాబు డ్రామా

➾ కేంద్ర మంత్రికి సీఎం లేఖ ఓ పెద్ద బోగస్
➾ జగన్ గుంటూరు పర్యటనలో మొత్తం
➾ భద్రతా వైఫల్యం
ఉద్దేశపూర్వకంగానే ఆయనకు భద్రత కల్పించలేదు
➾ మాజీ మంత్రి కాకాణి ధ్వజం



లోపల పేజీలో

## చెత్త సేకరణ వాహన డ్రైవర్లు
# క్రమశిక్షణ పాటించండి
### కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న చెత్త సేకరణ వాహనాల డ్రైవర్లు క్రమశిక్షణ పాటించి,నిర్దేశించిన సమయానికి తమకు కేటాయించిన డివిజన్లలో విధులకు హాజరుకావాలని కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు.

వివరాలు 02లో



# ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వ్యాపారాలు చేసుకోండి

## ఆటోడ్రైవర్లు క్రమశిక్షణ పాటించాలి - చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం పట్టణ ప్రజల రాకపోకలకు ఆటంకం కలగించకుండా వ్యాపారాలు చేసుకోవాలని రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులకు చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి విజ్ఞప్తి చేశారు. బుచ్చి బస్టాండ్ సెంటర్ నుంచి చెన్నూరు రోడ్డులో తోపుడు బళ్లపై పళ్ళు, కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తుల వద్దకు వెళ్ళి ప్రజలకు అసౌకర్యం కల్గించవద్దని కోరారు. చైర్ పర్సన్ సుప్రజ మురళి సూచనలతో వ్యాపారస్తులు రోడ్డుపై ఉన్న తోపుడు బండ్లను పక్కకు తీసుకెళ్లారు. తమ వల్ల ప్రజలకు ఇబ్బందులు రానివ్వమని హామీ ఇచ్చారు. ఆటోలు సైతం ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఒక క్రమ పద్ధతిలో రోడ్డు పక్కకు పెట్టుకోవాలని ఆటో డ్రైవర్లను కోరారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో బుచ్చి పట్టణ ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తానన్నారు. నూతన మార్కెట్, మున్సిపల్ కార్యాలయ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. షాపులు కోల్పోయిన వారి కోసం నిర్మిస్తున్న తాత్కాలిక రేకులు షెడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పఠాన్ నస్రిన్ ఖాన్, కౌన్సిలర్లు షేక్ రహమత్ బాషా, బెలూము మల్లారెడ్డి, రాచూరు సత్యనారాయణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మిర్చి రైతులపై సీఎం చంద్రబాబు డ్రామా..

- కేంద్ర మంత్రికి సీఎం లేఖ ఓ పెద్ద బోగస్
- జగన్ గుంటూరు పర్యటనలో మొత్తం భద్రతా వైఫల్యం
- ఉద్దేశపూర్వకంగానే ఆయనకు భద్రత కల్పించలేదు
- మాజీ మంత్రి కాకాణి ధ్వజం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గతంలో ఏనాడూ నాఫెడ్ ద్వారా మిర్చి కొనుగోళ్లు జరపకపోయినా మిర్చి రైతులను ఆదుకోవాలని కోరుతూ.. నాఫెడ్‌కి బోగస్ లేఖ రాసిన సీఎం చంద్రబాబు, మరోసారి రైతులను దారుణంగా వంచించారని వైయస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మిర్చి రైతులపై సీఎం చంద్రబాబుకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకం (ఎంఐఎస్)లో రైతులను ఆదుకోవాలని కోరేవారని ఆయన వెల్లడించారు. రైతులను ఆదుకోవాలన్న చిత్తశుద్ధి సీఎంకు లేదు కాబట్టే, ఉద్యాన శాఖ అధికారులు చెప్పిన రూ.3,480 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ గురించి పట్టించుకోలేదని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుంటే ఓర్చుకోలేకపోతున్నారన్న ఆయన, జగన్ పర్యటనలను అడ్డుకునే ఉద్దేశంతోనే గుంటూరు మిర్చియార్డు సందర్శనలో ఏమాత్రం భద్రత కల్పించలేదన్నారు. జగన్ పర్యటనతోనే రైతుల సమస్యలపై ప్రభుత్వంలో చలనం మొదలైందన్నారు. సమస్యలపై ప్రశ్నించే వారిపై కేసులు పెడతున్నారన్నారు. 'రైతుల అవస్థలు ఈ ప్రభుత్వానికి పట్టడం లేదు. టీడీపీ కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర దక్కడం లేదు. ఒకవైపు దిగుబడులు పడిపోయి, మరోవైపు మద్దతు ధర దక్కకపోవడంతో రైతులు అప్పుల పాలవుతున్నారని, మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి' అని డిమాండ్ చేస్తూ.. వైయస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ గుంటూరు మిర్చి యార్డును సందర్శించి రైతులతో మాట్లాడితే కూటమి ప్రభుత్వం తట్టుకోలేకపోతోందన్నారు. రైతులకు అండగా నిలవాలని జగన్ వెళితే.. వాస్తవాలను మరుగుపర్చి ప్రజల దృష్టి మళ్లించేందుకు విష ప్రచారం చేస్తోంద న్నారు. మమ్మల్ని ప్రశ్నిస్తే మీపై బురదజల్లుతాం అన్నట్లుంది ప్రభుత్వ వ్యవహారమన్నారు. ఆఖరుకి రైతులను కూడా అవమానించే విధంగా ప్రభుత్వం ఎల్లో మీడియా వ్యవహరిస్తోందని, జగన్ జనంలోకి వెళ్లకూడదని, ప్రజా సమస్యల మీద ప్రభుత్వాన్ని ప్రశ్నించకూడదని, తమ వైఫల్యాలు ప్రజల వద్ద ఎండగట్టొద్దు అన్నట్లుగా ఉంది ప్రభుత్వ వ్యవహారం అన్నారు. అందుకే జగన్‌కు జడ్ ప్లస్ కేటగిరీలో ఉన్నా, ఆయన గుంటూరు మిర్చి యార్డు పర్యటనలో కనీస భద్రత కూడా కల్పించలేదన్నారు. చివరకు రోప్ పార్టీ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. 'నడిచొచ్చే నిలువెత్తు అబద్ధం చంద్రబాబు.. ఆయన్ని సూపర్ సిక్స్ హామీల గురించి ప్రశ్నించకూడదు. రైతుల సమస్యలపై అస్సలు అడగకూడదు. ఏమడిగినా అధికారం చేతిలో ఉంది కాబట్టి కేసులు పెడతాం'.. అన్నట్లుగా సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అందుకే జగన్‌పైనా కేసు పెట్టారని, జగన్ గుంటూరు మిర్చి యార్డు పర్యటనతో ప్రభుత్వంలో చలనం వచ్చిందన్నారు. రైతుల సమస్యలపై కనీసం చర్చ మొదలైందని, ప్రభుత్వం రైతులను గాలికొదిలేసినప్పుడు, వారి బాధ్యతను గుర్తు చేయడానికి మాజీ సీఎం జగన్ పర్యటిస్తే, దానిపై ఆక్రోశం వెళ్లగక్కుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెమనాయుడు, ఇతర టీడీపీ నాయకులకు తన ఓపెన్ ఛాలెంజ్. మీరు నేరుగా మిర్చి యార్డుకు వెళ్లి రైతుల సమస్యల గురించి అడిగి రాగలరా ? మిర్చి రైతులు మిమ్మల్ని కారం దంచినట్టు దంచకుండా వదిలి పెట్టరన్నారు. నాఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు పచ్చి అబద్ధం అన్నారు. అచ్చెమ నాయుడు ప్రెస్‌మీట్ చూస్తే.. టీడీపీ ఆఫీసు నుంచి వచ్చిన పేపర్ చదవడం తప్ప, ఆయనకు రైతుల సమస్యలపై ఏమాత్రమైనా అవగాహన ఉందా.. అనే అనుమానం కలుగుతుందన్నారు. అలాంటి వ్యక్తి వ్యవసాయ మంత్రి కావడం మన రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. రైతుల కోసం నడుం బిగించినట్లు, నాఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు చేయాలని కోరుతూ.. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి సీఎం చంద్రబాబు ఒక బోగస్ లేఖ రాసి చేతులు దులిపేసుకున్నారు. ఈ లేఖ ద్వారా ఆయన రైతులను మరోసారి వంచించారన్నారు. గతంలో ఎప్పుడూ నాఫెడ్ ద్వారా మిర్చిని కొనుగోలు చేయడం జరగలేదన్నారు. మరి అలాంటప్పుడు మిర్చి రైతులకు మద్దతు ధర కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి, నాఫెడ్‌కు చంద్రబాబు లేఖలు రాయడం మిర్చి రైతులను మోసం చేయడం కాదా ! అని ప్రశ్నించారు. మిర్చి రైతుల సమస్యలపై ప్రభుత్వానికి ఉద్యానవన శాఖ అధికారులిచ్చిన నివేదికలో, క్వింటాలుకు రూ.11,600 చొప్పున మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కింద ఇస్తూ.. కనీసం 25 శాతం పంటను కొనుగోలు చేయాలని, ఇందుకోసం రూ.3,480 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ అవుతుందని చెప్పారు. ఆ మొత్తం భరించడానికి ఇష్టపడని సీఎం చంద్రబాబు, ఆ ప్రతిపాదనను పూర్తిగా పక్కనపెట్టిన మాట వాస్తవం కాదా ? మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కింద కాకుండా మార్కెట్ ప్రైస్ సపోర్ట్ కింద నాఫెడ్ తరఫున కొనుగోలు చేయాలని లేఖ రాయడం చేతులు దులిపేసుకోవమేదనన్నారు. చంద్రబాబు కేంద్ర మంత్రికి రాసిన లేఖ ప్రకారం చూసినా గత మా ప్రభుత్వంలో రైతుకు రూ.20 వేలకు తగ్గకుండా మద్దతు ధర లభించిందని, ఒకవేళ గతం కంటే ఎక్కువ ధరకు మిర్చి కొనుగోలు చేసి ఉంటే, దావోస్‌లో మాట్లాడి నేనే చేయించానని చంద్రబాబు ప్రచారం చేసుకుంటారని తెలిపారు.

## బుచ్చినగరంలో కుక్కలు స్వైర విహారం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. కుక్క కాటుకు గురైన వారు పది రోజులపాటు సంబంధిత మహిళలపై దాడి చేసిన కుక్కను అబ్జర్వ్ చేయాలని తెలిపారు. తక్షణమే స్పందించి బాధితురాలికి విశిష్ట సేవలు అందించిన డాక్టర్ పద్మజ, సిబ్బందికి పలువురు అభినందనలు తెలియజేశారు. బాధితురాలిని పరామర్శించిన వారిలో ఆస్పత్రి డైరెక్టర్ దొడ్ల.కోదండరామిరెడ్డి, బాధితురాలి కుమారుడు సుబ్రహ్మణ్యం, టీడీపీ బుచ్చి టౌన్ అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర డైరెక్టర్ తాళ్ల నరసింహస్వామి, తదితరులు ఉన్నారు.

## భూముల రీ సర్వేను పక్కాగా నిర్వహించాలి

### ముదివర్తిపాలెంలో భూముల రీ సర్వే పరిశీలన

### పక్కాగా రీసర్వే పూర్తి చేయాలి : కలెక్టర్ ఆనంద్



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** భూముల రీ సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఇందుకూరుపేట మండలం ముదివర్తిపాలెంలో అధికారులతో కలిసి భూముల రీసర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. మ్యాప్‌లో భూ విస్తీర్ణం, ఇప్పటి వరకు చేపట్టిన రీ సర్వే, ఇంకా ఎంత మేర సర్వే చేపట్టాల్సి ఉంది, రైతులకు నోటీసులు అందిస్తున్నారా.. అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం మేరకు సర్వే చేస్తున్నారా.. వంటి మొదలైన విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు ముందుగా ఫామ్ 19 నోటీసులు అందించి రోవర్ సహాయంతో ఖచ్చితమైన భూమి హద్దులు నిర్ధారించాలన్నారు. నోటీసులు అందుకునేందుకు అందుబాటులో లేని రైతులకు వాట్సాప్ ద్వారా పంపాలని సూచించారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పక్కాగా రీ సర్వేను పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణప్రసాద్, సర్వేయర్ హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ వాహన డ్రైవర్లు క్రమశిక్షణ పాటించండి : కమిషనర్ సూర్యతేజ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న చెత్త సేకరణ వాహనాల డ్రైవర్లు క్రమశిక్షణ పాటించి, నిర్దేశించిన సమయానికి తమకు కేటాయించిన డివిజన్లలో విధులకు హాజరుకావాలని కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ గురువారం స్థానిక టీబీ ఆసుపత్రి వెహికల్ షెడ్డును తనిఖీ చేశారు. డ్రైవర్లంతా నిర్దేశించిన సమయానికి వాహన షెడ్డుకు చేరుకుని హాజరు వేయాలని సూచించారు. సమయానికి హాజరైన వారందరూ కలిసి బృందంగా ఫోటో తీసి క్రమం తప్పకుండా ప్రతిరోజు తనకు పంపించాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా ఉదయం 6 గంటల నుంచి తమకు కేటాయించిన డివిజన్లలో చెత్త సేకరణ విధులకు డ్రైవర్లంతా హాజరు కావాలన్నారు. వాహనాలకు డీజిల్ నింపుకోవడంలో జాప్యం లేకుండా ముందురోజునే నింపుకోవాలని కమిషనర్ డ్రైవర్లకు సూచించారు. విధులలో అలసత్వం వహించకుండా నిబద్ధతతో పని చేయాలని కమిషనర్ వారికి సూచించారు. కార్యక్రమంలో వెహికల్ ఇంచార్జ్ రఘురాం, శానిటేషన్ సూపర్‌వైజర్ నరసింహారావు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి దంపతులను కలిసిన డిప్యూటీ మేయర్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు డిప్యూటి మేయర్‌గా ఎన్నికైన సయ్యద్ తహసీన్ మాగుంట లేఅవుట్‌లోని వీపీఆర్ నివాసంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. వేమిరెడ్డి దంపతులకు పుష్పగుచ్ఛంలిచ్చి ఆశీస్సులందుకున్నారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ సయ్యద్ తహసీన్, భర్త ఎస్ఆర్ ఇంతియాజ్ వేమిరెడ్డి దంపతులను కలిసిన వారిలో ఉన్నారు.

# జలాశయాలకు నిధులు కేటాయించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జరగనున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో మెట్ట ప్రాంతాల్లో నిర్మితమవుతున్న జలాశయాలకు నిధులు కేటాయించేలా ఈ ప్రాంత ప్రజాప్రతి నిధులు ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని జిల్లా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సీతారాం సాగర్ సాధన సమితి, రైతు సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారినా మెట్ట ప్రాంతాల ప్రజల తలరాతలు మారడంలేదు. నిధుల లేమితో మెట్ట ప్రాంతాలకు వరప్రసాదాలైన వెలుగొండ, పెద్దిరెడ్డిపల్లి, సీతారాంసాగర్ జలాశయాల పనులు దశాబ్దాలు కొనసాగుతున్నాయన్నారు. బంగారం పండే మెట్ట భూములు బీళ్లుగా మారాయన్నారు. సాగు, తాగునీరు కష్టాలు అధికమై ఆయా ప్రాంతాల్లో ప్రజల వలసలు పెరుగుతూ గ్రామాలు ఖాళీ అవుతున్నాయన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జలయజ్ఞంలో భాగంగా సీతారాంసాగర్‌కు రూ.850 కోట్లు నిధులు కేటాయించి శంకుస్థాపన చేసినా పనులు ప్రారంబించిన దాఖలాల్లేవన్నారు. దశాబ్దాల తరబడి వెలుగొండ, పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పనులు కొనసాగడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా జరగనున్న బడ్జెట్లో ఆయా ప్రాజెక్టుకు రూ.7వేల కోట్లు నిధులు కేటాయి ఉంచి త్వరితగతిన పనులు పూర్తి చేసి మెట్ల ప్రాంతాల్లో సాగు, తాగునీటి కష్టాలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, జేవీవీ నాయ కులు షేక్ దస్తగిరిఅహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి, రైతు సంఘం నాయకులు కోడె రమణయ్య, బాలగురవయ్య, బండి ప్రసాద్, నాయబ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 20 సామాజిక న్యాయ దినోత్సవం : న్యాయమూర్తి వాణి




**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డాక్టర్ సి.యామిని సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కే.వాణి ఆధ్వర్యంలో గురువారం బుచ్చిరెడ్డి పాలెం కృష్ణ చైతన్య డిగ్రీ కాలేజీ నందు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించవలసిన అవసరాన్ని గుర్తించేది సామాజిక న్యాయ అంతర్జాతీయ దినం ఈరోజును పేదరికం మినహాయింపు లింగ సమానత్వం నిరుద్యోగం మానవ హక్కులు సామాజిక రక్షణ వంటి సమస్యలను పరిష్కరించడం కోసం జరుపుకుంటారు అనేక సంస్థలు పేదరికం సామాజిక మరియు ఆర్థిక మినహాయింపు, నిరుద్యోగాన్ని పరిష్కరించడం ద్వారా ఎక్కువ సామాజిక న్యాయం కోసం ప్రణాళికలను రూపొందిస్తాయి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ఏటా ఫిబ్రవరి 20న జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏవీ చిరంజీవి పారా లీగల్ వాలంటీర్ పి.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఇది అక్రమ కేసు కొట్టి వేస్తున్నాము.. తీర్పు ఇచ్చిన న్యాయస్థానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఇది అక్రమ కేసు అంటూ ఈ కేసు కొట్టివేస్తున్నామని న్యాయస్థానం గురువారం తీర్పు ఇచ్చింది. దీనికి సంబంధించిన వివరాలు బాధితులు తెలియజేశారు. మండలంలోని కృష్ణపట్నం గ్రామపంచాయతీ పరిధిలో బకింగ్ హామ్ కెనాల్ – బంగాళాఖాతం మధ్య భాగం నందు సర్వేనెంబర్ 756లో ప్రభుత్వ భూమిని 2021వ సంవత్సరం జనవరి 26న హిటాచీ వాహనంతో గుంతలు తవ్వుతూ ఆక్రమించారని రెవిన్యూ శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం అందరికీ తెలిసిందే. అప్పుడు విఆర్వోగా పని చేసిన అధికారి ఈ కేసు పెట్టారు. కృష్ణపట్నం గ్రామంలోని కరణాల వీధికి చెందిన తొండమనాటి శ్రీధర్ అదేవిధంగా మరో తొమ్మిది మందిపై అధికారులు అక్రమ కేసు పెట్టారు. ఈ కేసు సుమారు నాలుగు సంవత్సరాల పాటు కొనసాగింది. ఆ సందర్భంలో భూముల వద్దకు వెళ్లిన రెవెన్యూ సిబ్బంది, పోలీసు విధులకు భంగం కలిగించారన్న కేసులో నేరం రుజువు కాకపోవడంతో వారిపై కేసు కొట్టివేస్తూ నెల్లూరు ఒకటవ తరగతి స్పెషల్ రైల్వే జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ పాలమంగళం వినోద్ తీర్పు చెప్పారు. విచారణా కాలంలో నిందితులపై నేరం రుజువు కాకపోవడంతో న్యాయమూర్తి వారిపై కేసు కొట్టివేస్తూ తీర్పు చెప్పారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గుడినరవ రైతుసేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులనాయక్, కొట్టాలపల్లి సొసైటీ సీఈవో పోలయ్య పరిశీలించారు. ప్రభుత్వ మద్దతు ధర గ్రేడ్-ఏ రకం క్వింటా రూ.2,320లు, సాధారణ రకం క్వింటా రూ.2,300ల చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కావున ఈ ప్రాంత రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# రహదారి పనుల పరిశీలన

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు రహదారిని నెల్లూరు నగర కమిషనర్ సూర్యతేజ, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రహదారి నిర్మాణ పనులు నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకనుగుణంగా జరగాలని సూచించారు. స్థానిక అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. టీడీపీ నేతలు అరవ శ్రీను, నూకరాజు మదన్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## అసంక్రమణ వ్యాధుల సర్వే పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామ ఎస్సీ కాలనీ, ఉదయగిరి పట్టణం కంసాలివీధుల్లో జరుగుతున్న అంసక్రమణ వ్యాధులు సర్వేను గురువారం గండిపాళెం పీహెచ్సీ ఆరోగ్య బోధకుడు వెంకటసుబ్బయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మహిళల్లో వచ్చే వివిధ రకాల క్యేన్సర్లపై అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం ఈ సర్వేలో పాల్గొని తమ సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పొదుపు గ్రూపుల నిర్వహణ అంతా లోకోస్ యాప్‌లోనే



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం యొక్క పొదుపు గ్రూపుల నిర్వహణ అంత లోకోస్ యాప్‌లోనే నమోదవుతుందని లీగల్ కంప్లైంట్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ కోటి అన్నారు. మండల కేంద్రంలోని సంఘమిత్ర కార్యాలయంలో ఈ యాప్ పైన కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, విలేజి ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు కల్పిస్తున్న శిక్షణ కార్యక్రమం గురువారం నాటికి ముగిసింది. మూడు రోజులపాటు జరిగిన ఈ శిక్షణలో అనేక అంశాల పైన శిక్షణ పొందారు. బ్యాంకు రుణాలు తీసుకున్న తర్వాత సకాలంలో చెల్లిస్తూ అదే విధంగా పొదుపు గ్రూపుల వివరాలు సక్రమంగా ఈ యాప్‌లో నమోదు చేయడం పైన వీరందరికీ శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ పొందిన వారు ప్రణాళిక బద్దంగా పనిచేయాలని ఏపీఎం నిర్మల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయండి




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రైతుల పండించిన ధాన్యానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం చేయాలని మద్దతు ధర ఇస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం గ్రామాల్లో ఆటో ప్రచార కార్యక్రమాన్ని ఆయా సంఘాలు నిర్వహించారు. 22వ తేదీన నెల్లూరు కేంద్రంగా జరిగే ర్యాలీ కార్యక్రమానికి రైతులు హాజరుకావాలని పిలుపునిస్తూ పై కార్యక్రమాన్ని జరిపారు. రైతుల పక్షాన పోరాటం చేస్తామని రైతు సంఘం నాయకులు తెలియజేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు అంకయ్య, రాదయ్య, కిరణ్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తబుట్టల పంపిణీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శకునాలపల్లి పంచాయతీలో గురువారం సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వరరెడ్డి, ఇన్‌చార్జ్ ఈవోపీఆర్డీ షేక్ కరీముల్లాలు ప్రతి ఇంటికి చెత్తబుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నివాసాల్లో మహిళలు తడి, పొడి చెత్తలను వేర్వేరుగా చేసి గ్రీన్‌అంబాసిడర్లకు అం దజేయాలన్నారు. ప్రతిఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ పై నిరసన ర్యాలీ




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ప్రజా ఉపయోగకర కేటాయింపులు లేవని, దేశ సంపదను, వనరులను, ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే విధంగా కేటాయింపులు జరిపారని, ఇది ప్రజలకు నష్ట దాయకమైన చర్య అని తెలుపుతూ వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం ఉదయం నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ నుండి వీఆర్సీ సెంటర్ వరకు నిరసన ర్యాలీ జరిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వామ పక్ష నాయకులు మూలం రమేష్,దామ అంకయ్య, రాంబాబు నరసింహులు మాట్లాడు తూ.. పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో దేశా నికి ప్రజలకు ఉపయోగపడే కేటాయింపులు చేయలేదని అన్నారు. కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయల రాయితీలను, రుణాలు రద్దు చేసే చర్యలను తీసుకున్నారని అన్నారు. ప్రభుత్వ బీమా సంస్థ ఎల్ఐసిలో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకి అనుమతి ఇవ్వడంతో ప్రభుత్వ రంగ బీమాకు పూర్తిగా నిర్వీర్యం చేసే పరిస్థితి ఏర్పడినదని అన్నారు. బీజేపీ అధికారం లోకి వచ్చిన కాలంలో అనేక రకాల ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టారని విమర్శించారు. తెలుగువారు పోరాడి సాధించు కున్న విశాఖ స్టీల్ ప్లాంటును సైతం అదే తర హాలో చేస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాకు సంబంధించిన ప్రకటనే బడ్జెట్లో లేదని అన్నారు. కనీసం విభజన చట్టం హామీల ప్రకారం కూడా ఆంధ్రప్రదేశ్‌కు నామ మాత్రమైన కేటాయింపులు కూడా చేయకపో వడం విచారకరమని అన్నారు. విద్య, వైద్యం, గ్రామీణ ఉపాధి హామీ పథకం, వ్యవసాయ రంగం లాంటి కీలక రంగాలకు కూడా నిధుల కేటాయింపు నామమాత్రంగానే చేయడం పూర్తిగా ప్రజావ్యతిరేక బడ్జెట్ గా నిలిచినదని అన్నారు. దేశ సంపదను, వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టడమే లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు జరిగాయని అన్నారు. బడ్జెట్ కేటాయింపులలో దేశానికి ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని ప్రజలకు తెలియజేసే దానిలో భాగంగా వామపక్షాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలందరూ ప్రజల వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అనుసరిస్తున్న దుర్మార్గపు చర్యలను గుడ్డిగా తెలుగుదేశం, జనసేన, వైసీపీలు సమర్థించడం విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, నాయకులు జి.నాగేశ్వరరావు, పి.సూర్యనారాయణ, కాయంబు శ్రీనివాసులు, ఆంజనేయులు, కొండా ప్రసాద్ మాలకొండయ్య, నజీర్, అరిగెల రమమ్మ సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాల దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలంలో బీసీ, రెడ్డి, కాపు, వైశ్య, బ్రాహ్మణ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం మండల ప్రజా పరిషత్ బోగోలు కార్యాలయంలో మండలంలోని పలు బ్యాంకు మేనేజర్లు ఎల్.ప్రమోద్‌కుమార్, బ్రాంచ్ మేనేజర్ ఐఓబి, కె.రామకృష్ణ, బ్రాంచ్ మేనేజర్ యూనియన్ బ్యాంక్, ఎస్.జోసెఫ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, ఎం.గోపి, కెనరా బ్యాంకు, అసిస్టెంట్ మేనేజర్, పి.సుబ్రహ్మణ్యం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్ బోగోలు వారి దరఖాస్తులు చేసుకున్న వారినీ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు యూనియన్ బ్యాంకు-53, ఎస్బిఐ-41, ఐఓబి-29, కెనరా బ్యాంకు(ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు)-30 మొత్తం 153 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇంటర్వ్యూలో అర్హులైన వారిని జాబితాను వీలైనంత త్వరలో విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా షేక్ రఫీ మాలిక్



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఒకటవ అదనపు జిల్లా జడ్జి కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది షేక్ రఫీ మాలిక్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురు వారం ఉత్తర్వులు జారీ చేసింది. రఫీ మాలిక్ గతంలో 2017 నుండి 2022 వరకు నాలుగవ అదనపు జిల్లా జడ్జి కోర్టుకు రెండుసార్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు. 2017 ఆగస్టు 15న అప్పటి జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు ఉద్యోగ బాధ్యతలు సమర్థ వంతంగా అంకితభావంతో నిర్వర్తించినందుకు జిల్లా స్థాయిలో రఫీ మాలి క్ సేవలను గుర్తించి ప్రశంసా పత్రం అందజేశారు. అల్లూరుకు చెందిన రఫీ మాలిక్ 2004న న్యాయవాద వృత్తిలో ప్రవేశించి రఫీ దివం గత సీని యర్ న్యాయవాది ఎం.సూర్యప్రకాశరావు వద్ద జూనియర్‌గా పని చేశారు. రఫీ మాలిక్ నియామకం పట్ల న్యాయవాదులు హర్షం వెలిబుచ్చారు.

# స్వర్ణ లింగేశ్వరుడి మహాశివరాత్రి ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని స్థానిక మూలాపేట నెల్లూరు చెరువు గణేష్ ఘాట్ వద్ద గురువారం ఉదయం శ్రీ స్వర్ణ లింగేశ్వర స్వామి వారికి 108 కిలోల భస్మంతో భస్మాభి షేకం మహా పూర్ణాహుతి కుంభ ప్రోక్షణ కార్యక్ర మాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కామేశ్వర రావు, వెంకటేశ్వర్లు, సుజాత, మహాలక్ష్మి, హర్షవర్ధన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొ న్నారు. శ్రీ స్వర్ణ లింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా స్వర్ణ భారత్ ట్రస్ట్, విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి, సింహపురి కార్తిక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరుగు తాయని విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు పిట్టి సత్య నాగేశ్వరరావు, కార్యదర్శి పీ సురేందర్ రెడ్డి, ముక్కాల వ్యాస్ ప్రసాద్, సింహపురి కార్తిక దీపోత్సవ సమితి ప్రధాన కార్యదర్శి భయ్యా మల్లిక, కోడూరు జయప్రద పేర్కొన్నారు. గురువారం స్వర్ణ లింగేశ్వర స్వామి దేవస్థానం నందు జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మహ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం నుంచి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఫిబ్రవరి 25వ తేదీన త్రయోదశి ప్రదోష వేళ నందీశ్వర స్వామి వారికి శ్రీ స్వరలింగేశ్వర స్వామి వారికి ప్రదోష భిషేకాలు అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠ కుంభ స్థాపన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 26వ తేదీనబుధవారం శివరాత్రి రోజు ఉదయం పలు పుణ్య నది జల తీర్థాలు కుంభమేళా జల తీర్థాలతో శ్రీ స్వర్ణ లింగేశ్వర స్వామివారికి భక్తుల స్వహస్తాలతో అభిషేక కార్యక్రమం జరిపి అనంతరం 108 లీటర్ల చెరుకు రసంతో అభిషేక కార్యక్రమం, విశేష పూజలు వేద పండితులచే రుద్ర హోమం జరుగుతుందన్నారు. మహా శివరాత్రి వేళ లింగోద్భవ అభిషేకములు, శివరాత్రి జాగరణ కార్యక్రమం సాంస్కృతిక భజనలు కోలాటాలు భక్తి గీతాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి స్వర్ణ భారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ దీప వెంకట్, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దంపతులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

## పంట నమోదుకు ఈకేవైసీ తప్పనిసరి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మండలంలోని కనుపూరు, కసుమూరు గ్రామాల్లో రైతు నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి.హరి కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులు పంట నమోదు (క్రాప్ రిజిస్ట్రేషన్), ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. పంట నమోదు చేయని రైతులకు ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ధాన్యం కొనుగోలు, పంటల బీమా తదితర పథకాలు నిలిచిపోవచ్చునని ఆయన హెచ్చరించారు. రైతులు తమ భూముల వివరాలను వెంటనే రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కె)లో నమోదు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని కోల్పోవద్దని సూచించారు.పంట నమోదు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు : ప్రభుత్వ పథకాలు అందుబాటులోకి వస్తాయి. ధాన్యం కొనుగోలు, మద్దతు ధర పొందే అవకాశం, పంటల బీమా, నష్ట పరిహారం సులభంగా లభ్యం, రైతు రుణాలు, పెట్టుబడి సబ్సిడీలకు అర్హత, రైతులందరూ తమ భూముల వివరాలు నమోదు చేయించుకొని, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాలని వ్యవసాయ శాఖ అధికారి డి.కరుణాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సబ్సిడీ ఋణాల దరఖాస్తులను పరిశీలన



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ ఋణాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి ధృవపత్రాలను బ్యాంకు మేనేజర్లు, మండల పరిషత్ సిబ్బంది సంయుక్తంగా శుక్రవారం పరిశీలించారు. మండలానికి సంబంధించిన 150 దరఖాస్తులకు గాను కెనరా బ్యాంక్ ఏఎస్ పేట 93 మంది, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వాశిలి 9 మంది, యూనియన్ బ్యాంక్ ఆత్మకూరు 17 మంది దరఖాస్తుదారులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ ఏఎస్ పేట మేనేజర్ వెంకటేశ్వరరావు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వాశిలి మేనేజర్ నాగేంద్ర, యూనియన్ బ్యాంక్ ఆత్మకూరు మేనేజర్ కిరణ్ ఎంపీడీవో ప్రసన్నకుమారి పంచాయతీ కార్యదర్శులు కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

# బడ్జెట్లో ప్రజా వ్యతిరేక ప్రతి ప్రాధనలను ప్రజలు తిప్పుకొట్టాలి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రజా వ్యతిరేక ప్రతిపాదనలను తిరస్కరించాలని సీపీఎం, సీపీఐ నాయకులు కోరారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట అఖిల భారత వామ పక్షాల పిలుపుమేరకు ధర్నా చేపట్టి నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ మేరకు వారు తహసిల్దార్ ప్రమీల కు వినతిపత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు. సీపీఎం నాయకులు తాళ్లూరు మాలాద్రి మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్లో ప్రజా వ్యతిరేక ప్రతిపాదనలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతరామన్‌ను ప్రవేశపెట్టారన్నారు. బడ్జెట్‌పై నిరసనగా ఈనెల 14 నుండి 20 వరకు నిరసనలు తెలియజేసినట్లు తెలిపారు. మోడీ ప్రభుత్వం సంపన్నులకు రాయితీలు ఇవ్వడం పేదలకు కోత పెట్టడం మంచిది కాదన్నారు. నిరుద్యోగ సమస్యను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించిందన్నారు. ఆహార, సబ్సిడీలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం గ్రామీణ అభివృద్ధి సామాజిక సంక్షేమంపై పెట్టిన ఖర్చు గత ఏడాది కంటే బాగా తగ్గిపోయిందన్నారు. ఉపాధిహామీ పథకానికి నిధులు కేటాయించడం లేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు రావి మాలాద్రి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో వ్యవసాయానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు, బలహీన వర్గాలకు నిధులు పెంచాలని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఆరోగ్య రంగానికి 3శాతం, విద్యారంగానికి 6 శాతం, జిడిపిలో కేటాయింపులు పెంచాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, దమ్ము దర్గాబాబు, సిపిఎం నాయకులు ఆంటోనీ బాబులు పాల్గొన్నారు.

# వైసీపీకి మద్దతుగా 54వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని 54వ డివిజన్ వైసీపీ నాయకులు అస్లాం ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ సమస్యలపై పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో అపూర్వ స్పందన లభిస్తుందని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని చంద్రశేఖర్ రెడ్డికి తెలియజేశారు. త్వరలో డివిజన్ నాయకులు అందరితో సమావేశమై పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లామని చంద్రశేఖర్ రెడ్డి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సలాం, మున్నా భాయ్, బాషా తదితర నేతలు పాల్గొన్నారు.

# మంత్రి ఆనం చొరవతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని జడ్పీ హైస్కూల్, బీసీ బాలుర హాస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వెళ్లే రోడ్డుకు సిమెంటు రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. ఇటీవల కురిసిన వర్షాలకు హై స్కూల్‌కి వెళ్లే దారి బురద మయంగా తయారై విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలకు వెళ్లాలన్న తీవ్ర అవస్థలకు గురయ్యారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళే రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ మేరకు అనుమసముద్రం గ్రామ నాయకుడు పులిమి సుధాకర్ రెడ్డి రోడ్డు విషయమై రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు. దాంతో స్పందించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు పిహెచ్‌సికు వెళ్ళే రోగులు ఇబ్బందులు పడకుండా రోడ్డు పనులను ప్రారంభించాలని పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి ఆనం ఆదేశాల మేరకు సీసీ రోడ్డు పనులను గ్రామ టీడీపీ నాయకుడు సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు, ఉద్యోగస్తులు ప్రజల ఇబ్బందులు గుర్తించి రోడ్డు మంజూరు చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆప్కాస్‌ను రద్దు చేయాలి

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆప్కాస్‌ను రద్దు చేసి మునిసిపల్ కార్మికులను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించే చర్యలను ఆపి మునిసిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని సంతపేటలోని పాత మున్సిపల్ ఆఫీసు వద్ద గురువారం ఉదయం మున్సిపల్ కార్మికులు నిరసన ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ.. మోడీ డైరెక్షన్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి ఆప్కాస్ ఉద్యోగులకు అన్యాయం చేయడం తగదు అని తెలిపారు. ఉన్న హక్కులను ఊడబెరికే విధంగా క్యాబినెట్ నిర్ణయం చేయడం విచారకరం అని, సీనియార్టీ ప్రకారం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి అని అనేక సంవత్సరాలనుండి పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయకపోగా ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించడం సిగ్గుచేటు అని అన్నారు. ఆప్కాస్ ఉద్యోగులను ఐక్యం చేసి హక్కులు కాపాడేందుకు పోరాటం నిర్వహిస్తామని సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు తెలిపారు.

## లోన్లుదరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** గురువారం బుచ్చిరెడ్డిపాలెం మండల పరిషత్ కార్యాలయంలో బీసీ, ఈబీసీ, కాపు, కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాల ఋణాలు మంజూరుకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ దామరమడుగు మేనేజర్ బాలాజీ ఎంపీడీవో శ్రీహరి పాల్గొన్నారు.

## జ్ఞానజ్యోతిశిక్షణ కార్యక్రమం సందర్శన



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** గురువారం పెనుబల్లిలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు జరుగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంను జిల్లా అకడమిక్ అధికారి జి.సుధీర్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడి టీచర్స్‌తో శిక్షణా కార్యక్రమం గురించి మాట్లాడి పిల్లల అభ్యసన గురించి, అంగన్వాడి పాఠశాలలు అభివృద్ధి గురించి మాట్లాడటం జరిగింది. కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి జి.సుధీర్ బాబు, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు కె.ఫణీంద్ర, ఆర్‌పిఎస్ ఎం.విజయ్‌కుమార్, కె.ఉమ, సీఆర్‌ఎంటీ పి.మహేష్ పాల్గొన్నారు.

## నేడు సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం బీసీ కార్పొరేషన్ యూనిట్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బ్రహ్మయ్య గురువారం తెలిపారు. మండలంలోని 44 బీసీ కార్పొరేషన్ యూనిట్లకు 277మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇంటర్వ్యూలకు దరఖాస్తు చేసుకున్న వారు తమ కుల, ఆదాయం, ఆధారం, బ్యాంకు, పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని అన్నారు. శుక్రవారం అన్నవరం, బ్రాహ్మణ క్రాక-1, బ్రాహ్మణక్రాక-2, చామదల, చిన్న క్రాక, చోడవరం, గట్టుపల్లి సచివాలయాల పరిధిలో ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయి అన్నారు. అలాగే మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు జలదంకి వన్, జలదంకి టు సోమవరప్పాడు, జమ్మలపాలెం, తిమ్మసముద్రం సచివాలయాల పరిధిలో ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

## పర్వత రెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ వైసీపీ నగర కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని గురువారం వెంకటేశ్వరపురం వైఎస్ఆర్సిపి నాయకులు మస్తాన్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు కలిశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డితో వారు డివిజన్ సమస్యలపై చర్చించి పార్టీ బలోపేతం దిశగా పని చేస్తామని తెలిపారు.

# అప్పారావుపాళెంలో పొలంపిలుస్తోంది







**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం అప్పారావుపాళెంలో బుధవారం మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్‌బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వం నూతనంగా అమలుచేయతలపెట్టిన రైతురిజిస్ట్రీపోర్టల్ గురించి రైతులకు వివరించారు. స్వంత భూమికలిగిన ప్రతిరైతుకు ఈ విధానంద్వారా ప్రత్యేక విశిష్టగుర్తింపు నెంబరు కేటాయిస్తారన్నారు. రైతుసేవా కేంద్రాల ద్వారా రైతుల నమోదు, రిజిస్ట్రేషన్ ఉచితంగా జరుగుతుందన్నారు. ఈవిశిష్ట నెంబర్‌తోనే ప్రభుత్వ వ్యవసాయపథకాలు, సబ్సిడిలు వర్తిస్తాయని ఆయన తెలిపారు. ప్రతిరైతు తప్పకుండా తమ సమీప రైతుసేవాకేంద్రంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. రైతులు సాగుచేస్తున్న పంటలను కూడా తప్పకుండా నమోదు చేయించుకోవాలని కూడా కిషోర్‌బాబు కోరారు. ఈనెల 25వ తేదీలోగా ఇకెవైసి చేయించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన రైతులతో కలిసి పొలాల్లో సాగుచేస్తున్న పంటలను పరిశీలించేలా క్షేత్రపరిశీలనగావించారు. ఈ కార్యక్రమంలో విఏఏ డి.అర్చన, అప్పారావుపాళెం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 26న శివాలయంలో శివరాత్రి వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణం లోని శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీకాశీవిశ్వేశ్వ రాలయం (శివాలయం)లో ఈనెల 26వ తేదీన అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని, పార్వతీపరమే శ్వరుల కళ్యాణోత్సవం నిర్వహిస్తామని ఆలయ ప్రధానఅర్చకులు, రాష్ట్ర అర్చక, పురోహిత సంఘ అధ్యక్షులు మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ పేర్కొన్నారు. భక్తులు విరివిగా హాజరై స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని తిలకించి స్వామి, అమ్మవార్ల తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు. 26వ తేదీ తెల్లవారుఝామున 3గంటలకు శ్రీస్వామివారికి మమాన్యాసపూర్వక ఏకాదశిరుద్రాభిషేకం కార్యక్రమాన్ని భక్తబృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. ఉదయం 5గం టలకు అమ్మవారికి చందనాలంకార కార్యక్రమం నిర్వహిస్తామని, ఉభయకర్తలుగా తాళ్ళూరు చంద్రశేఖర్-పుష్పలత దంపతులు వ్యవహరి స్తారని, ఉదయం 7గంటలకు పార్థివలింగ రుద్రాక్షలింగాభిషేకం నిర్వహిస్తా మని, ఉభయ కర్తలుగా పుచ్చలపల్లి రవీంద్రా రెడ్డి-రాధిక దంపతులు వ్యవహరిస్తారని, 11 గంటలకు స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం జరుగుతుం దని, ఉభయకర్తలుగా డాక్టర్ దేవిరెడ్డి కార్తికే యరెడ్డి-మైథిలి(అమెరికా)లు వ్యవ హరిస్తారని, రాత్రి 8గంటలకు శ్రీ అన్నపూర్ణా సమేతశ్రీ విశ్వేశ్వరస్వామి వార్లకు అష్టోత్తరశతకల శాభి షేకం జరుగుతుందని, ఉభయకర్తలుగా పి.జవ హర్లఆల్-రమణమ్మ దంపతులు వ్యవ హరిస్తా రని, రాత్రి 10గంటలకు శ్రీఅన్నపూర్ధాన సమేత విశ్వేశ్వరస్వామిల అన్నాభిషేక కార్యక్రమం నిర్వహిస్తామని, ఉభయకర్తలుగా కుక్కపల్లి శ్రీనివాసులునాయుడు-కిరణ్మయి దంపతులు వ్యవహరిస్తారని శివయ్యస్వామి వివరించారు. రాత్రి 11గంటలకు లింగోద్భవ కాలంలో శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహిస్తామన్నారు. ఉదయం 11.30గంటలనుండి అన్నదాన కార్యక్రమం



పెద్దఎత్తున నిర్వహిస్తామని, భక్త మండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహి స్తామని ఆయన తెలిపారు. అన్నదానానికి విరా ళాలు ఇవ్వదలచినవారు 9440465814, 98483 41261, 9490467289 నెంబర్ల ద్వారా ఇచ్చి రశీదులు పొందాలని ఆయన పేర్కొన్నారు.

# విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ముగిసిన జాతీయ సదస్సు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరా ములు నెల్లూరు జిల్లా విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం (వీఎస్‌యూ), ఐసీఎస్ఎస్ఆర్- ఎస్ఆర్‌సీ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహిం చిన రెండు రోజుల జాతీయ సదస్సు విజయవం తంగా ముగిసింది. 'సమర్థమైన ఉపాధి మార్గాల కోసం కొత్త మార్గాలు, గ్రామీణ వృత్తులను విస్త రించడం' (ఇన్నోవాటివ్ పాత్వేస్ టూ సూస్టైనబ్లె లివలిహూడ్స్, డైవర్సిఫయింగ్ రూరల్ ఒక్యూ పషన్స్) అనే అంశంపై జరిగిన ఈ సదస్సు టూరిజం మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. సదస్సు ముగింపు సమావేశం వర్సిటీలోని సీవీ రమన్ సెమినార్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విశ్వవిద్యా లయ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డా. కె.సునీత మాట్లాడు తూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడం ద్వారా ఆర్థిక వ్యవస్థ బలో పేతం అవుతుందని, నూతన ఆవిష్కరణలతో విద్యార్థులు గ్రామీణ వృత్తులను విస్తరించేందుకు కృషి చేయాలన్నారు. సదస్సులో వీఎస్‌యు కళాశాల, నెల్లూరు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా. ఎం.హనుమారెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి సద స్సులు విద్యార్థులకు వ్యాపార ఆలోచనలను ప్రేరే పిస్తాయని, గ్రామీణ అభివృద్ధికి పరిశోధనలను ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణ పర్యాట కాన్ని అభివృద్ధి చేయాలి. ఈ కార్యక్రమానికి ఐఐటిటిఎం నోడల్ ఆఫీసర్ సంజీవ్‌రెడ్డి, కర్ణాట కలోని కోలార్ ప్రభుత్వ కళాశాల పర్యాటక విభాగ అధిపతి మహేశ ముఖ్యఅతిథులుగా హాజ రయ్యారు. వారు మాట్లాడుతూ.. గ్రామీణ పర్యా టకాన్ని అభివృద్ధి చేసేందుకు సాంకేతిక పరి జ్ఞానం, మార్కెటింగ్ వ్యూహాలు అవసరమని, యువత దీన్ని ఉపాధిగా మలచుకోవాలని సూచించారు. అదేవిధంగా, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.రాధమ్మ, డీఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.నాగరాజ కుమారి మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ పథకాలు, శిక్షణా కార్యక్రమాలను రైతులు, యువత సద్వినియోగం చేసుకుంటే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. సదస్సు కన్వీనర్ డా. ఎం.త్యాగ రాజు సదస్సు నివేదికను సమర్పించి, అతిథులను శాలువాలతో సత్కరించి, పాల్గొన్న విద్యార్థులు, పరిశోధకులకు ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డా. పి.సుజాత, సెమినార్ కో కన్వీనర్లు ప్రొఫెసర్ కెవిఎస్ఎన్. జవహర్ బాబు, డా. కె.నీల మణికంఠ, ఎం.విక్రమ్ కుమార్, ఇతర విభాగాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భీమా ఉద్యోగుల గంటపాటు సమ్మె




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆలిండియా ఇన్సూరెన్స్‌ఎంప్లాయిస్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు కోర్కెల సాధనలో భాగంగా ఆత్మకూరులో గురువారం ఎల్ఐసి ఉద్యోగులు ఒక గంటపాటు సమ్మె చేశారు. స్థానిక భీమాసంస్థలో పనిచేసే క్లాస్3, క్లాస్4 ఉద్యోగులు ఒక గంటపాడు విధులు నిర్వహించకుండా సమ్మె చేశారు. ఎల్ఐసిలో సిబ్బంది కొరత కారణంగా క్లాస్3, క్లాస్4 ఉద్యోగాల నియామకాలు వెంటనే చేపట్టాలని ఈ సమ్మె నిర్వహించారు. ఈసందర్భంగా ఎల్ఐసి ఉద్యోగుల సంఘ బ్రాంచ్ కార్యదర్శి శ్యామ్‌ప్రభాకర్ మాట్లాడుతూ ఆలిండియా ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్‌కు వెంటనే గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ బ్రాంచ్‌యూనిట్ అధ్యక్షుడు టి.రమేష్ మాట్లాడుతూ ఎల్ఐసి ప్రీమియం మీద జిఎస్టిఇ రద్దుచేయాలని, ఎఫ్‌డిఐ 74శాతంనుండి 100శాతానికి పెంచాలని కోరారు. ఈకార్యక్రమంలో యూనియన్ ట్రెజరర్ సాయితేజ, నందగోపాల్, యూనియన్ కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం బండారుపల్లిలో ఇటీవల జరిగిన ఘర్షణలో తెలుగుదేశం వారిచేత గాయపడిన వైసీపీ నాయకులను గురువారం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. నియోజకవర్గ నాయకులతో కలిసి విక్రమ్‌రెడ్డి బండారుపల్లికి వెళ్ళి బాధితులను పరామర్శించి ఘర్షణ సంఘటన వివరాలు అడిగి తెసుకున్నారు. దాడిలో గాయపడిన కోనేపల్లి సుదాకర్‌రెడ్డి, ఇప్పగుంట కృష్ణయ్యలను ఆయన పరామర్శించారు. నెల్లూరులో చికిత్సపొందుతున్న మరో బాధితుడు ఇప్పగుంట రామనారాయణ ఆరోగ్యపరిస్థితి గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. గొడవలకు గల కారణాలను అడిగి తెలుసుకున్న విక్రమ్‌రెడ్డి దాడి ఘటనపై చట్టపరంగా ముందుకెళతామని, అందరికి అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ ఆక్వా జోన్ నందు సాగు చేయండి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆక్వా జోన్ విభాగంలో ఆక్వా సాగు చేసుకోవాలని జిల్లా మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని మత్స్య కళాశాల నందు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంపై కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆ శాఖ అధికారులతో పాటు కేంద్ర ప్రభుత్వ నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఆక్వా రైతులకు ఈ కార్యక్రమం గురించి తెలియపరిచారు. ఆక్వా రంగంతోపాటు మెరైన్, చెరువులు అదే విధంగా నీటి నిల్వ ప్రాంతాల్లో చేసే సాగు పైన అధికారులు వివరించారు. ఎన్ఎఫ్‌డిబి విభాగం అధికారి సల్మా కేంద్ర ప్రభుత్వ పథకాల పైన మాట్లాడారు. ప్రతి ఒక్కరు రైతులు తీసుకుంటూ రిజిస్ట్రేషన్ చేయించుకుని సాగు చేసుకుని ప్రమాద సమయంలో ఆర్థిక సాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ బాల సుబ్రమణియన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కనీస మద్ధతుధర ఇవ్వాలి




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం రైతులు పండించే ధాన్యానికి కనీస మద్ధతు ధర ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆత్మకూరు శాఖ ప్రధాన కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యానికి మద్ధతుధర కోసం ఈనెల 22వ తేదీన నెల్లూరులో జరిగే మహాప్రదర్శనకు రైతులను సమాయత్తం చేసేందుకుగాను ఆత్మకూరులో గురువారం ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, తేమశాతం, మట్టిపెళ్ళలు ఉన్నాయన్న సాకుతో పుట్టికి దామాషాప్రకారం తరుగు దాన్యం తీసుకోరాదని, కొనుగోలు కేంద్రాలవద్దనే ధాన్యాన్ని తీసుకోవాలని, మిల్లర్లకు అక్కడనుండే పంపించేలా చర్యలు ఉండాలని, స్వామినాధన్‌కమీషన్ సూచించిన మద్దతుధర విధానం అమలుచేయాలని డిమాండ్ చేవారు. ఈ డిమాండ్ల సాధనకోసం ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, కౌలురైతుసంఘం, వ్యవసాయకార్మికసంఘంలు ఉమ్మడి కార్యాలచరణగా ఈనెల 22వ తేదీన నెల్లూరులో మహాప్రదర్శన తలపెట్టిమన్నారు. నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండు సమీపంలోని ఏబిఎం కాంపౌండ్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు మహాప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ మహాప్రదర్శనలో ఆత్మకూరు ప్రాంతం నుండి రైతులు, కౌలురైతులు, వ్యవసాయ కూలీలు విరివిగా తరలిరావాలని కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్కు కృష్ణప్రసాద్‌తోపాటు గంటా లక్ష్మీపతి, పి.కృష్ణమోహన్, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆలిండియా ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్‌కు వెంటనే గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ బ్రాంచ్‌యూనిట్ అధ్యక్షుడు టి.రమేష్ మాట్లాడుతూ.. ఎల్ఐసి ప్రీమియం మీద జిఎస్టిఇ రద్దుచేయాలని, ఎఫ్‌డిఐ 74శాతం నుండి 100శాతానికి పెంచాలని కోరారు. ఈకార్యక్రమంలో యూనియన్ ట్రెజరర్ సాయితేజ, నందగోపాల్, యూనియన్ కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్ సంస్థ బలోపేతానికి కలిసి పనిచేద్దాం : ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** బీఎస్ఎన్ఎల్ బలోపేతానికి కలిసి పనిచేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, టెలికం అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ప్రజలు బీఎస్ఎన్ఎల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నెల్లూరు నగరంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో గురువారం టెలికం అడ్వైజరీ కమిటీ(టీఏసీ) తొలి సమావేశం ఎంపీ వేమిరెడ్డి అధ్యక్షతన, సంస్థ నెల్లూరు ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ అమరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో బిఎస్ఎన్ఎల్ అందిస్తున్న సేవలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు. ముందుగా బిఎస్ఎన్ఎల్ కార్యాలయానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డికి బిఎస్ఎన్ఎల్ ప్రతినిధులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రారంభమైన సమావేశంలో నూతనంగా ఎన్నికైన టెలికం అడ్వైజరీ కమిటీ(టీఏసీ) సభ్యులను పరిచయం చేశారు. బిఎస్ఎన్ఎల్ సాధించిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి జిల్లాలో బిఎస్ఎన్ఎల్‌కు సేవలకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. నెట్‌వర్క్ సమస్యలపై ప్రధానంగా చర్చించారు. అనంతరం టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు కావలి, ఉదయగిరి, ఆత్మకూరు, నెల్లూరు సిటీ, రూరల్, కందుకూరు, కోవూరు నియోజకవర్గాల్లో ఉన్న ఇబ్బందులను సభ ముందుంచారు. దీనికి అమరేంద్ర రెడ్డి స్పందిస్తూ.. ప్రతినిధులు తెలిపిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని, ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మళ్లీ ఆరు నెలల తర్వాత నిర్వహించుకునే ఈ సమావేశం నాటికి ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని ఎంపీ వేమిరెడ్డి అధికారులను ఆదేశించారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీఎస్ఎన్ఎల్ నెల్లూరు జిల్లాలో దాదాపు 2లక్షల 7వేల మంది కస్టమర్లకు సర్వీసెస్ అందిస్తోందన్నారు. 17 సంవత్సరాల తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలో అక్టోడర్-డిసెంబర్ కాలానికి రూ.262 కోట్ల లాభాలు వచ్చాయని, అంతకుముందు ఏడాది ఇదే సమయంలో రూ.1569 కోట్ల నష్టం వచ్చిందన్నారు. లాభాలు సంస్థ అభివృద్ధికి నిదర్శనమని స్పష్టం చేశారు. టెలికం రంగంలో ప్రైవేట్ సెక్టార్ నుంచి నుంచి తీవ్ర పోటీ ఉన్నా.. బీఎస్ఎన్ఎల్ తన ఉనికిని కాపాడుకుంటోందన్నారు. మారుతున్న కాలానికి తగ్గట్లుగా ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 301 4జి టవర్లు ఏర్పాటు చేశారని, మరిన్ని టవర్లు ఏర్పాటుకు అధికారులు కృసి చేస్తున్నారు. ఇటీవల గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు 4జీ, 5జీ సేవలు అందించేందుకు బీఎస్ఎన్ఎల్ కృషి చేస్తోందని స్పష్టం చేశారు. టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఆయా నియోజకవర్గాల్లో ఉన్న ఇబ్బందులను సభ దృష్టికి తెచ్చారని, అధికారులు వాటిపై దృష్టి పెట్టి పరిష్కారం చూపుతారన్నారు. వినియోదారులకు 4జీ సేవలు అందిస్తూనే, 5జీపై దృష్టి సారించాల్సి ఉందన్నారు. సంస్థ అభివృద్ధికి టీఏసీ సభ్యులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, టీఏసీ సభ్యులు బీఎస్ఎన్ఎల్ అందించే వివిధ సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నెల్లూరు బిఎస్ఎన్ఎల్‌కు ఏడాదికి 30 కోట్ల ఆదాయం వస్తోందని, దాన్ని 50 కోట్లకు పెంచేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ సంస్థకు పూర్వవైభవం తీసుకురావటానికి కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ అమరేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. టీఏసీ సమావేశం సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విలువైన సూచనలు, సలహాలు అందించారని, తప్పకుండా వాటిని పాటిస్తామన్నారు. కమిటీ సభ్యులు దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరించేలా ప్రయత్నిస్తామన్నారు. ఎంపీ సహకారంతో జిల్లాలో బిఎస్ఎన్ఎల్ సంస్థ బలోపేతానికి మరింత కృషి చేస్తామని స్పష్టం చేశారు. నెట్‌వర్క్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతామన్నారు. కార్యక్రమంలో టీఏసీ సభ్యులు కటారి రమణయ్య, గుర్రం మాల్యాద్రి, ప్రసాద్, బ్రహ్మానందం, రమేష్ బాబు, ముంగర గోపాల్, అనూష, సురేంద్ర రెడ్డి, డిజిఎం ఎం.శ్రీనివాసరావు, ఐఎఫ్ఏ శ్రీనివాసరావు, ఏజీఎం పి.శ్రీనివాసరావు, ఇతర ముఖ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలను ఆదుకుంటాం

*(మొదటి పేజీ తరువాయి)*

రైతులను కోరారు. తక్కువ వడ్డీకి రుణాలు, నాణ్యత గల విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు అంంచడంతో పాటు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో సహకార సంఘాల పాత్ర కీలకమన్నారు. జిల్లాలోనే ప్రప్రథమంగా పడుగుపాడు సహకార సంఘం ఆధ్వర్యంలో 'అగ్రి అవుట్ లెట్' ప్రారంభించడం చాలా సంతోషకర విషయమన్నారు. 'అగ్రి అవుట్ లెట్' ద్వారా రైతులకు సంబంధించిన వ్యవసాయ పరికరాలు రాయితీ ధరలపై అందివ్వడంతో పాటు బియ్యం విక్రయాలు చేయడం ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అన్నదాతల ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచేందుకై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ.. గత 2024-25 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి 43 వేల 402 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించారన్నారు. రైతులకు ఉచితంగా భూసార పరీక్షలు చేయడంతో పాటు సబ్సిడి పై విత్తనాలు, ఎరువుల సరఫరాకు సంబంధించి దాదాపు 300కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. 'పొలం పిలుస్తోంది' అన్న కార్యక్రమాన్ని రూపొంంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతుల వద్దకు వెళ్లి వ్యవసాయంలో మెళకువలు నేర్పే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి రైతాంగం తరుపున ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ధన్యవాదాలు తెలియ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి గుర్రప్ప, పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, కోవూరు మండల టిడిపి అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, అత్తిపల్లి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కళ్ళజోళ్ళ పంపిణీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా అంధత్వ నివారణాసంస్థ ఆధ్వర్యంలో ఆత్మకూరులో గురువారం డివిజన్ స్థాయిలోని విద్యార్థులకు కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు. గతంలో విద్యార్థులకు కంటిపరిక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు అవసరమైన వారిని గుర్తించిన జిల్లా అంధత్వ నివారణా సంస్థ గురువారం స్థానిక ఏపి గురుకుల బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు కళ్ళజోళ్ళను అతిధులుగా హాజరైన రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, జిల్లా టిడిపి అధికారప్రతినిధి చంద్రా వెంకటసుబ్బానాయుడుల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ పాఠశాలకు చెందిన 60మంది విద్యార్థినిలకు కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు. డివిజన్‌లోని అనంతసాగరం మండలంలో 71మందికి, సంగం మండలంలో 36మందికి, ఆత్మకూరు మండలంలో 156మందికి, ఏఎస్‌పేట మండలంలో 68మందికి, మర్రిపాడు మండలంలో 138మందికి, చేజర్ల మండలంలో 102మంది విద్యార్థులకు కళ్ళజోళ్ళను పంపిణీ చేశామని సంబంధిత అదికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారామెడికల్ ఆప్తాలమిక్ అసిస్టెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఆర్.వినోద్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రూ.2వేలతో రూ.40 లక్షల ప్రమాద బీమా



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** భారతీయ స్టేట్ బ్యాంకు వ్యక్తిగత ప్రమాద బీమా పథకాన్ని (పీఏఐ) మరింత విస్తరించిందని, ఏడాదికి రూ.2వేల ప్రీమియంతో రూ.40లక్షల ప్రమాద బీమా కల్పిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిందని పొదలకూరు ఎస్బీఐ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ పీ.ఎస్. రాజు గురువారం అన్నారు. ఈ వ్యక్తి గత ప్రమాద భీమా పాలసీ పథకాన్ని పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లను న్నట్లు తెలిపారు. ప్రీమియం రూ.100కు రూ.2లక్షలు, రూ.500కు 10లక్షలు, రూ.1000కు 20లక్షలు, గరిష్టంగా రూ.2 వేలకు రూ.40లక్షల బీమా పొందవచ్చని వివరించారు. రోడ్డు ప్రమాదాలు, కరెంట్ షాక్, వరదలు, భూకంపం, పాము, తేలు కాటు మరణాలకు బీమా వర్తిస్తుందని చెప్పారు. 18 నుంచి 70 ఏళ్ల వయసున్న వారెవరైనా బీమా చేయించుకోవచ్చని వెల్లడించారు. ఆసక్తి కలిగిన ఖాతాదారులు స్థానిక బ్యాంకును సంప్రదించాలన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతి

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచల సత్రం మండలంలోని పుడిపర్తి గ్రామంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దారా శేషాద్రి (25), తండ్రి వెంకటరత్నం, దామరమడుగు గ్రామం, వెంకటాచల సత్రం మండలం, నెల్లూరు జిల్లాకు చెందిన ఈ యువకుడు విద్యుత్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు.ఈ ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు అతడిని వెంటనే ఏసీఎస్ఆర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతున్న సమయంలోనే, ఫిబ్రవరి 19న రాత్రి 9:04 గంటలకు అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై మృతుడి తండ్రి దారా వెంకటరత్నం (55) పోలీసులకు ఫిర్యాదు చేసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అందువల్ల, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# బీసీ రుణ గ్రస్తులకు దృవపత్రాలు పరిశీలన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బీసీ కార్పొరేషన్ రుణ గ్రస్తులకు ధ్రువ పత్రాలు పరిశీలించారు. నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నెల్లూరు రూరల్ మండలం ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వి.శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ.. బీసీ కార్పొరేషన్ రుణాలకు నెల్లూరు రూరల్ మండలంలో పరిధిలో 225 మంది దరఖాస్తు చేసుకున్నారని వారిలోఇప్పటి వరకు 181 మంది హాజరయ్యార న్నారు. మండల పరిధిలోని 18 పంచాయతీలకు సంబంధించిన దృవపత్రాలు పరిశీలన నిర్వహిస్తున్నామన్నారు. ఈ పరిశీలన కార్యక్రమానికి పలువురు బ్యాంక్ మేనేజర్లు హాజరయ్యారని తెలిపారు.

# ఏపీపీఎస్‌సీ మెయిన్స్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్‌సీ) గ్రూప్–2 మెయిన్స్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలులో గ్రూప్–2 పరీక్షల కోఆర్డినేషన్ అధికారి, కందుకూరు సబ్ కలెక్టర్ టి.శ్రీపూజ, డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావుతో కలిసి పరీక్షల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 23న జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాల్లో ఉదయం, మధ్యాహ్నం గ్రూప్–2 మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కోవూరు మండలం గంగవరంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల, నెల్లూరులోని వి.ఆర్. పిజి స్టడీస్, నెల్లూరు ధనలక్ష్మిపురంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల, వెంకటాచలం సమీపంలోని క్యూబా ఇంజనీరింగ్ కళాశాల, నెల్లూరు అపోలో హాస్పిటల్ సమీపంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల, కలివెల పాలెం, ధనలక్ష్మిపురంలోని నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్, నెల్లూరు రామలింగాపురంలోని జగన్స్ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ ఏడు పరీక్షా కేంద్రాలకు ఏడుగురు లయజనింగ్ అధికారులను నియమించినట్లు చెప్పారు. మొత్తం 4102 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన చెప్పారు. స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్‌ఒపి) ప్రకారం పరీక్షలను పక్కాగా నిర్వహించాలన్నారు. పరీక్షల సమన్వయ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, సీసీ కెమెరాల ఏర్పాటు మొదల్కైన మౌలిక వసతులు, భద్రతాల చర్యలు సక్రమంగా ఉండేలా పరీక్షా కేంద్రాలను వ్యక్తిగతంగా పరిశీలించాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోని ప్రతి గదిలో కూడా సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జెరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు తెరుచుకోకుండా 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. సెల్‌ఫోన్లను పరీక్షా కేంద్రంలోని డిపాజిట్ కేంద్రంలో డిపాజిట్ చేయాలన్నారు. ప్రతిఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ముందస్తు చర్యలు చేపట్టి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం పరీక్షల కోఆర్డినేటింగ్ అధికారి టి.శ్రీపూజ పరీక్షలకు సంబంధించి సాంకేతికపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇన్విజిలెటర్లకు ముందుగా అన్ని సూచనలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్‌సీ అసిస్టెంట్ సెక్రటరీ కృష్ణవేణి, సెక్షన్ అధికారులు అంజన, ఆర్.వి.రమణ, పరీక్షల లయజనింగ్ అధికారులు శ్రీధర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాలు జరగా కుండా చూడాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సుజాత**




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మాతా శిశు మరణాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని డాక్టర్ వి.సుజాత తెలిపారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శిశు మరణాలని సబ్ కమిటీ సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో 2024 గత నవంబర్, డిసెంబర్ నెలలలో సంభవించిన 9 శిశు మరణాలకు గల కారణాలు లోపాలు గురించి క్షుణ్ణంగా సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని గుర్తించి త్వరిత గతిన నమోదు చేయాలని, అన్నీ రకాల పరీక్షలు తప్పని సరిగా చేయాలని హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఆటంకం లేకుండా సంపూర్ణ ఆరోగ్య రక్షణ కల్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసవం జరిగే వరకు సంబంధిత ఆరోగ్య పర్యవేక్షకురాలుకు పూర్తి భాధ్యత అప్పగించవలసిందిగా, పిల్లలకు తప్పనిసరిగా తల్లి పాలు ఇచ్చేలాగా, పుట్టిన పిల్లలందరికి 0 డోసు 24 గంటలలో ఇవ్వాలని కోరారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని పిల్లలకు రక్తహీనత లేకుండా ఐరన్ సిరప్ మాత్రలు తప్పని సరిగా ఇచ్చేలాగా పర్యవేక్షించవల్సిందిగా వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు జరిగేలాగా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని, అర్హులైన ప్రతి గర్భిణీ స్త్రీకి, బాలింతకు జేఎస్‌వై అండ్ జె ఎస్ఎస్‌కె పథకాలు క్రింద లబ్ధి చేకూరేలాగా చూడాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఏ తల్లి, బిడ్డ కూడా రక్తహీనత వలన సకాలంలో వైద్య సేవలు అందక మరణించినట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత వైద్య ఆరోగ్య సిబ్బంది పైన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎల్ఏడీఓ డాక్టర్ షేక్ ఖాదర్ వలి, డీఐఓఏ డాక్టర్ ఉమామహేశ్వరి, పీఓ (ఎఫ్‌పీసీ) డాక్టర్ పీఎల్ దయాకర్, డిప్యూటీ డీఎం హెచ్ఓలు డాక్టర్ పి.బ్రిజిత, డాక్టర్ ఎస్ రజని, అసిస్టెంట్ ప్రొఫెసర్ (పీడియాట్రిక్) జిజిహెచ్ డాక్టర్ జి.గ్రేస్ ఎస్తేర్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డెమో కె.కనకరత్నం, డిపిహెచ్ఎన్ఓ జి.మంజుల, ఎస్ఓ కె.సహన, సంబంధిత వైద్యాధికారులు ఆరోగ్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రయాణికుల నుంచి ఆటోవాలాలు అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని కావలి అసిస్టెంట్ మోటార్ వాహన తనిఖీ అధికారులు కె.కరుణాకరన్, బీ.లక్ష్మీబాయి పేర్కొన్నారు. ఆటోవాలాలు అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఫిర్యాదు చేయడంతో గురువారం వారు ఉదయగిరి పట్టణంలో 167–బీజీ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిమితికిమించి ప్రయాణికులను చేరవేస్తున్న 10 ఆటోలు, లైసెన్సు, సరైన పత్రాలు, టాక్సీ చెల్లించని 10 ఇతరత్రా వాహనాలకు జరిమానా విధించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎవరైనా అధిక చార్జీలు వసూలు చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు సకాలంలో చెల్లించాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక సూర్య



**విలేకర్లు కావలెను**

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9963827227**


# శివరాత్రి ఉత్సవాలకు మేకపాటిని ఆహ్వానించిన కాశీనాయనాశ్రమ భక్తులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ శివార్లలోని తిరునాళ్లతిప్పపై ఉన్న శ్రీశ్రీశ్రీ కాశీనాయనాశ్రమం ఆవరణలోని దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో ఈనెల26వతేదీన శివరాత్రి పర్వదినమహొత్సవానికి, శివపార్వతుల కళ్యాణోత్సవానికి ఆశ్రమభక్తమండలి ప్రతినిధులు బుధవారం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని ఆహ్వానించారు. ఆయనచేత ఉత్సవ కరపత్రాలను విడుదల చేయించారు. విక్రమ్‌రెడ్డిని ఆశ్రమభక్త మండలి సభ్యులు శాలువాతో సన్మానించి శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించారు. 13సంవత్సరాలుగా నిరాటంకంగా జరిగే నిత్యాన్నదానంతో మహర్షులు, అమ్మవార్ల పాదస్పర్శతో పునీతమైన తిరునాళ్లతిప్ప కాశీనాయనాశ్రమంలో అత్యంత వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం జరుగుతుందని వారు ఎమ్మెల్యేకు వివరించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఎంతో విశిష్టంగా నిర్వహించే శివరాత్రి ఉత్సవాలు, శివపార్వతుల కళ్యాణోత్సవానికి తాను తప్పకుండా హాజరవుతానని మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పొదలకూరు రోడ్డు తెలుగు గంగ కాలనీలో వైసీపీ జిల్లా కార్యదర్శి అయిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి స్వగృహంలో జరిగిన వారి కుమార్తె జాహ్నవి వివాహ వేడుకకు గురువారం వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ నేతలను చంద్రశేఖర్ రెడ్డి కలిసి ఆప్యాయంగా పలకరించారు.

